



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు 12


# నిండు జీవితానికి... 2 చుక్కలు

- రేపటి నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం
- పోలియో చుక్కలు వేసేందుకు 4,20,911 మంది చిన్నారుల గుర్తింపు
- జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) : నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో అంతం.. మనందరి పంతం, పోలియోను తరిమేద్దాం.. అందమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం.. అంటూ పల్స్‌పోలియో కార్యక్రమంపై జిల్లా వైద్యారోగ్యశాఖ విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కలు వేసేందుకు ఆదివారం నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైద్యారోగ్యశాఖ చర్యలు చేపడుతుంది. గ్రామీణ స్థాయి నుంచి విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వైద్యాఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 12వ తేది నుంచి మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1551 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 422, గ్రామీణ ప్రాంతాల్లో 1,129 కేంద్రాలున్నాయి. 0–5 సంవత్సరాలలోపు పిల్లలు 4,20,911 ఉన్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 1,99,967 ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో 2,20,944 ఉన్నారు. వీరందరికి పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. 155 మంది రూట్ సూపర్‌వైజర్లు, 6,204 మంది బూత్ టీం సభ్యులను ఏర్పాటు చేశారు. అలాగే 9 మొబైల్ టీంలు, 18 ట్రాన్సిట్ పాయింట్స్... బస్టాండ్లు, ఇతర కూడలిలో ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయిలో 12 మంది పర్యవేక్షులు విధుల్లో

మిగతా 2లో

## ఏర్పాట్లు పూర్తి చేశాం



డాక్టర్ కె.లలితాదేవి
జిల్లా వైద్యాధికారి

జిల్లా వ్యాప్తంగా 0–5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లాలో 4,20,911 మంది చిన్నారులకు చుక్కలు వేయనున్నాం. ఇందు కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. ఐదేళ్లలోపు పిల్లందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి. ఇందుకు కోసం ప్రతీ ఒక్కరు బాగస్వాములై విజయవతం చేయాలి. పోలియో వ్యాధిని రూపుమాపేందుకు చుక్కలు వేయించడమే ఏకైక మార్గం. ఈనెల 12వ తేది పోలింగ్ బూత్‌లో చుక్కలే వేయడం జరుగుతంది. ఆ రోజు వేయించలేని చిన్నారులకు ఈనెల 13 నుంచి 15వ తేది వరకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరి చుక్కలు వేయించేలా జాగ్రత్త పడాలి. నిండి జీవితానికి రెండు చుక్కలు అందించి పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి.



### సాంకేతిక రంగాల్లో...

# విద్యార్థులు రాణించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):వికారాబాద్ జిల్లా విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ ఐ ఎ)" కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలైందని అన్నారు. శుక్రవారం ఆయన వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మి బాయి (బాలికలు) ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థులను ప్రశంసించారు. శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు. జిల్లాలో 5 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్ షాప్‌లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 568 మంది విద్యార్థులు (వీరిలో 453 మంది బాలికలు, 115 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థు లకు సర్టిఫి కెట్లు అందించబడగా, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించబడతాయని, భవిష్యత్తులో ఈ కిట్లు వారి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచి, నూతన ప్రాజెక్టులు రూపొందించేందుకు తోడ్పడతాయన్నారు.

**శిక్షణ పొందిన పాఠశాలలు:**

1. ZPHS Boys, Vikarabad - 98
2. ZPHS Girls, Vikarabad - 122
3. ZPHS Kothagadi - 97
4. KGBV, Vikarabad - 121
5. Sangam Laxmi Bai TGRS(G), Yennepally - 130

ఈ కార్యక్రమంలో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జేశ్వంత్ పాఠశాల ప్రిన్సిపల్, మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# షామీర్‌పేట చెరువులో... అంతర్జాతీయ క్రీడలు

- రోయింగ్ ఛాంపియన్‌షిప్-2026
- వేదిక కోసం అధికారు ఏర్పాటు
- వీసీ అండ్ ఎండీ ఎ. సోనిబాలా దేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగవంతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) : తెలంగాణ ప్రభుత్వం మరియు రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఇంటర్నేషనల్ రోయింగ్ ఛాంపియన్ షిప్–2026 నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

మిగతా 2లో

### నక్షబాటను...



నక్షబాటను ధ్వంసం చేసిన దృశ్యం

# మాయం చేసే కుట్ర

- జేసిబిల సహాయంతో ధ్వంసం
- ఆగ్రహించిన గ్రామస్థులు
- మీడియాకు సమాచారం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 10) : వ్యాపార కోణంలో ఆలోచిస్తూ నక్షబాటలను మాయం చేసేందుకు కొందరు తమ అతి తెలివిని ప్రదర్శిస్తున్నారు. ప్రత్యామ్నాయ రహదారులు ఏర్పాటు కావడంతో ఎంతో కాలంగా ఉన్న నక్ష బాటను తమ ఆదీనంలోనికి తీసుకుంటే అడిగేవారు ఉండరని అనుకున్నారు. కాని అసలు విషయం తెలుసుకున్న గ్రామస్థులు జరుగుతున్న తతంగాన్ని మీడియా దృష్టికి తేవడంతో విషయం కాస్తా బహిర్గతం అయిన సంఘటన రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. కేశంపేట మండలంలోని వేములనర్వ గ్రామం మీదుగా షాద్‌నగర్ – కేశంపేట మద్య రాకపోకలు సాగించేందుకు గ్రామ శివారులోని సర్వే నెంబర్‌లు 285, 284, 274 మీదుగా గతంలో నక్షాబాట ఉండేది. ఈ దారిలోనే గతంలో దేవరకొండ, జడ్చర్ల సర్వీస్ బస్‌లు నడి చేవని గ్రామస్థుల ద్వారా తెలుస్తుంది. అయితే కాలక్రమేనా షాద్‌నగర్ – కేశంపేట రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సమయంలో అడ్డగోలుగా వంకరలు తిరగకుండా గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 232 దాటిన వెంట నే సర్వే నెంబరు 285 మీదుగా కాకుండా 233, 233, 238, 239 సర్వే నెంబర్ల నుండి రహదారిని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి వాహనాల రాకపోకలు ప్రస్తుతం వరకు కూడా ఈ దారిగుండానే కొనసాగుతున్నాయి. అయితే ఇటీవలే కొందరు రియల్టర్లు వేములనర్వ గ్రామంలోని 274, 275,276 ఇలా పలు సర్వే నెంబర్లలో వ్యాపారరిత్యా భూములను కొనుగోలు చేశారు. ఎలాగూ తమ పట్టా పోలాల మీదుగా వెలుతున్న నక్షాబాట వృదాగా ఉందని వారు తమ అతి తెలివిని ప్రదర్శించి నక్షాబాటను కాస్తా కబ్జా చేసే ప్రయత్నం

మిగతా 2లో



గ్రామ రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న నక్షాబాట

# నిండు జీవితానికి... 2 చుక్కలు

**మొదటిపేజీ తరువాయి...** పాల్గొంటున్నారు. వీరిలో పట్టణ ప్రాంతాల్లో 5, గ్రామీణ ప్రాంతాల్లో 7 మంది పర్యవేక్షులున్నారు. జిల్లాలోని 443 హై రిస్క్ ప్రాంతాల్లో 5,973 మంది చిన్నారులకు చుక్కలు వేసేందుకు గుర్తించారు. పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంగా నిర్వహించేందుకు 6 మంది ప్రోగ్రాం అధికారులు, 5 మంది డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, 54 మంది మెడికల్ ఆఫీసర్లను నియమించారు. అలాగే 61 మంది స్టాఫ్ నర్స్, ఎంపిహెచ్‌ఏలు 4,13, ఆశా వర్కర్లు 1,385, అంగన్‌వాడి వర్కర్లు, ఆయాలు 1,600, నర్సింగ్ విద్యార్థులు 604 మంది పల్స్‌పోలియోలో కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇటుకబట్టీలు, నిర్మాణ ప్రాంతాల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 12న ఆదివారం మొదటి రోజు ఇప్పటికే గుర్తించిన పల్స్ పోలియో చుక్కల కేంద్రాల్లో, 13వ తేది నుంచి 15వ తేది వరకు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు.

# నక్షబాటను... మాయం చేసే కుట్ర

**మొదటిపేజీ తరువాయి...** చేస్తున్నారని గ్రామస్థులు మీడియాకు తెలియజేశారు. అప్పటికే జేసిబీల సహాయంతో నక్షాబాటను కొంత మేర ద్వంసం చేసి టిప్పర్ల ద్వారా భూమిని చదునుచేసుకునే పనిలో సదరు రియల్టర్లు ఉండటాన్ని గమనించిన మీడియా అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు అక్కడకు చేరుకుని రికార్డుల్లో నక్షాబాట ఉండటం స్పష్టంగా ఉందని ఎట్టి పరిస్థితిలో దానిని ద్వసం చేయరాదని నిర్వాహకులకు తెలియజేశారు. తాము హెచ్ఎండిఏ అనుమతితో వెంచర్‌ను నిర్వహిస్తున్నామని అందుకు సంబందించిన పూర్తి రికార్డులను తహశీల్దార్ కార్యాలయంలో అప్పజెప్పుతామని తెలియజేశారు. అసలు విషయం ఏమిటంటే హెచ్ఎండిఏ అనుమతులు పొందిన సదరు వెంచర్ పేరు ఏమిటని అడిగితే అనుమతి పత్రాలు ఇస్తామని దాట వేయడం ఇందులో కొసమెరుపు. రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా నక్షాబాటతో పాటు పక్కనే నాయనోని చెరువు ఉండటం కనిపిస్తుంది. అయితే ఆయా సర్వే నెంబర్ల మీదుగా వాగు ప్రవాహం రావడానికి అధికారులు రహాదారులపై కల్వర్టులను ఏర్పాటు చేశారు. కాని ప్రస్తుతం భూములు కొన్న నిర్వాహకులు వాగు ప్రవాహానికి అడ్డుగా మట్టిని పోస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే నీటి ప్రవాహనికి వీలుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తామని పక్క రైతులకు చెబుతున్నారని, ఇదే జరిగితే తమ వ్యవసాయ పొలాలు సాగుకు పనికిరాకుండా పోతాయని స్థానిక రైతు నర్సింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయమై గ్రామస్థులు ఉన్నతాధికారులకు నేరుగా లిఖిత పూర్వక ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నక్షబాట విషయంలో అధికార యంత్రాంగం ఎలా వ్యవహరిస్తుందో వేచి చూడాలి మరి.



ప్రస్తుతం కేశంపేట-షాద్‌నగర్ రహదారి ఉన్న సర్వే నెంబర్లు

# షామీర్‌పేట చెరువులో... అంతర్జాతీయ క్రీడలు



**మొదటిపేజీ తరువాయి...** షామీర్పేట్ చెరువును వేదికగా పరిశీలించేందుకు అధికారులు గురువారం మరియు శుక్రవారం రోజు స్థల తనిఖీలు చేపట్టారు. రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ టీమ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అధికారులు కలిసి చెరువు పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు నీటి మట్టం, నీటి నాణ్యత, సురక్షిత జోన్‌లు, రవాణా సౌకర్యాలు, మరియు చెరువు పరిసర వసతులపై విపులమైన సమీక్ష చేపట్టారు. తనిఖీల కార్యక్రమంలో వీసీ అండ్ ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎ. సోనిబాలా దేవి (ఐఎఫ్ఎస్), షామీర్పేట్ ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, ఇరిగేషన్ విభాగం అధికారులు, డివైఎస్వో అధికారులు, సిబ్బంది, డిస్ట్రిక్ట్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. రోయింగ్ ఫెడరేషన్ టెక్నికల్ నిపుణులు షామీర్పేట్ చెరువు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినదిగా ఉందా అనే అంశంపై ప్రత్యక్ష పరిశీలన నిర్వహించారు. క్రీడా శాఖ అధికారులు మాట్లాడుతూ, "హైదరాబాద్‌ను అంతర్జాతీయ రోయింగ్ మ్యాప్‌లో నిలబెట్టే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది. షామీర్పేట్ చెరువు పరిమాణం, నీటి స్థిరత్వం, పరిసర వాతావరణం రోయింగ్ క్రీడలకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించాం" అని తెలిపారు. తనిఖీల అనంతరం అధికారులు రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు అంతర్జాతీయ నిపుణులతో కలిసి సాంకేతిక నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఆ నివేదిక ఆధారంగా చెరువులో తాత్కాలిక మౌలిక వసతులు, సేఫ్టీ జోన్లు, ఫ్లోటింగ్ స్టార్ట్ ప్లాట్‌ఫాంలు, మీడియా గ్యాలరీలు, ప్రేక్షకుల వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

రవీంద్ర భారతిలో నిర్వహించిన సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి పూల మొక్కను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రవీంధ్ర భారతిలో శుక్రవారం ఆర్.టి.ఐ.పై నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్,సభ్యులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన జీతం ఇవ్వాలి

### -ఎమ్మెల్యే 'మర్రి'కి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ లో విధులు నిర్వర్తిస్తున్న తమకు సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. అదే విధంగా ఉద్యోగాల క్రమబద్ధీకరణ అంశాన్ని పరిష్కరించాలన్నారు. శుక్రవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పు ( యాక్ట్ 8558 %శీట% 2018) ప్రకారం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుం టామని, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకట రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అద్వితీయం నృత్య దీక్షాలయ కూచిపూడి నృత్య కళ ఉపాసన





రవీంధ్ర భారతి, మేజర్ న్యూస్ 10 : ప్రముఖ కూచిపూడి నాట్య శిక్షణ సంస్థ నృత్య దీక్షాలయ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులచే కళా ఉపాసన పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. తొలి రోజు గణపతిని స్తుతిస్తూ.. చెన్నైకి చెందిన నాట్య గురువు కల్పన శ్రీనివాస్ శిష్యురాలు నిత్య ధవళ, సౌర్యం అంశంగా సూర్యున్ని స్మరిస్తూ హైదరాబాద్ కు చెందిన నాట్య గురువు లక్ష్మీ శంకర్ శిష్యురాలు జి. వేద,కౌమారం అంశం గా కుమార స్వామిని స్మరిస్తూ కేరళకి చెందిన బాలకృష్ణన్ శిష్యురాలు గౌతం మహేశ్వర్, వైష్ణవి అంశంగా విష్ణువును స్తుతిస్తూ పద్మావని జై కిషోర్ శిష్యురాలు సాత్విక రెడ్డి, శాక్తం అంశం గా శక్తిని స్తుతిస్తూ చావలి బాలా త్రిపుర సుందరి శిష్యురాలు సౌమ్య, శైవం అంశం గా శివుని స్తోత్రం చేస్తూ కొత్తగూడెం కు చెందిన సీతా మహాలక్ష్మి శిష్యురాలు మనీష నాట్య ప్రదర్శన చేసి ప్రేక్షకుల్లో అధ్యాత్మిక భావన కలిగించారు రెండవ రోజు దీక్షితులు ,అమృతా లాహిరి లాస్య కల్ప షర్మిలా విశ్వాస్ తదితరులు నాట్య ప్రదర్శన లు తాత్విక భావన కలిగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నాట్య గురువు అరుణ బిక్షూ, సంధ్యా రాజు పాల్గొని ప్రసంగించారు. నృత్య దీక్షాలయ సంస్థ నిర్వాహకురాలు లక్ష్మీ శంకర్ మంచి ప్రయత్నం చేసి రెండురోజుల పాటు కూచిపూడి నృత్య ప్రక్రియలో పలువురు నృత్య ప్రదర్శనతో నాట్యంలో అధ్యాత్మిక భావన కలిగించారని పేర్కొన్నారు. భారతీయ కళలను భవిష్యత్ తరాలకు అందించాలని ఆకాంక్షించారు.

# ఈఎస్సి ఐ లో మధ్యప్రదేశ్ ఇంజనీర్లకు గ్రాండ్ వాటర్ రీఛార్జ్ టెక్నిక్ పై శిక్షణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ అనేది ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన విభిన్న పారిశ్రామిక వృత్తులలో శిక్షణ మరియు మార్గదర్శక సలహాలను అందిస్తుందని, ఆల్ ఇండియా ట్రేడ్ పరీక్షలను నిర్వహిస్తూ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు జాతీయ ట్రేడ్ సర్టిఫికేట్ ఇస్తామని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ సుహాస్ దేశముఖ్ అన్నారు. గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో శుక్రవారం రోజు జరిగిన గ్రౌండ్ వాటర్ రీ చార్జ్ టెక్నిక్స్ అండ్ మేనేజ్మెంట్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో అయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ఆశించిన విధంగా వ్యక్తుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచడం ద్వారా, ఉపాధి అవకాశాలను గణనీయంగా పెరుగుతాయన్నారు. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ఫిట్టర్, ప్లంబర్ ఎలక్ట్రిషియన్, మోటార్ వెహికిల్, రిఫ్రిజరేషన్ ఎయిర్ కండిషనింగ్, ఎలక్ట్రానిక్స్, టూల్ అండ్ డై మేకింగ్ లాంటి వృత్తులతో పాటుగా నాన్-ఇంజనీరింగ్ వృత్తు లైన ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ హాస్పిటాలిటీ తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో దేశంలోని లక్షలాది మంది పేద మధ్య తరగతి కుటుంబాలు ఈ వృత్తులపైనే ఆధారపడుతూ జీవిస్తున్నారన్నారు. శిక్షణ అనే పదానికి చివర అనే పదం ఉండదని, అన్ని రకాల వృత్తి ఉద్యోగాల్లో పనిచేస్తున్నవారందరూ కూడా శిక్షణ ద్వారా ఎప్పటికపుడు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ఉద్యోగులకు గత నలభై ఏళ్లుగా శిక్షణ ఇస్తున్న సంస్థ దేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఒక్కటే ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఎస్కీ సేవలను ఆయన అభినందించారుసమావేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన 33 మంది జియోలజిస్టులకు, ఇంజనీరింగ్ సిబ్బందికి గత అయిదు రోజులుగా గ్రౌండ్ వాటర్ రీ ఛార్జ్ టెక్నీక్స్ పై సీనియర్ ఫ్యాకల్టీలతో శిక్షణ ఇచ్చామన్నారు. రాజీవ్ గాంధీ మిషన్ ఫర్ వాటర్ షెడ్ మేనేజిమెంట్ కింద మధ్య ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎస్కీ విజయవంతం చేసిందన్నారు. ఒక్క వాటర్ షెడ్ కార్యక్రమాలే కాకుండా పవర్ అండ్ ఎనర్జీ, సివిల్ ట్రాన్స్ పోర్టేషన్,మైనింగ్ తదితర పన్నెండు రకాల విషయాలపై నిపుణులైన ఫ్యాకల్టీలతో ఎస్కీ శిక్షణ ఇస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారుఅయిదు రోజుల శిక్షణలో గ్రౌండ్ వాటర్ డేటా కలెక్షన్, ఎనాలిసిస్. జియో ఫిజికల్ సర్వేస్, ఆర్టిఫీషియల్ రీ ఛార్జ్ సైట్స్, గ్రౌండ్ వాటర్ కెమికల్ క్వాలిటీ తదితర విషయాలపై సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా శిక్షణ ఇప్పించడంతో పాటుగా శిక్షణకు వచ్చిన అభ్యర్థులకు జూబిలీ హిల్స్ లోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఫీసర్ ఇంచార్జ్ ఎం. కవిత తదితరులు పాల్గొన్నారు.

# నాగారం పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి**






**కీసర,మేజర్ న్యూస్(అక్టోబర్, 10):**
కీసర మండలంలోని నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర మండల విద్యాశాఖ అధికారి జమదగ్ని, చీర్యాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి. రాములు జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో రూపొందించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చలికాలంలో సైనికులు వేడిగా ఉండే సోలార్ ప్యానెల్ కోటు, ఫ్యాక్టరీల నుండి వెలువడే కాలుష్యాన్ని ఫిల్టర్ చేసే పరికరాల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమాన్ని అగస్త్య ఫౌండేషన్ సభ్యులు త్రివేణి, అఫ్షాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు రమా సత్యశ్రీ, కమల, అర్చన, సంధ్యా రాణి, వందన సమన్వయకర్తలుగా బాధ్యతలు నిర్వర్తించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్ కుమార్, రఘు, శ్రీదేవి, అజీజ్ అహ్మద్, పద్మ, గాయత్రి, వరమ్మ, సంజయ్ రాణీ, పాండురంగారెడ్డి, సుప్రజ, విద్యా వాలంటీర్స్ స్వప్న, పావని, పవిత్ర పాల్గొన్నారు.




# మేడ్చల్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిపిఎం డిమాండ్

**● గుంతలు పూడ్చి ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని వినతిపత్రం**

**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్, 10):**
మేడ్చల్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులపై సిపిఎం పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ట్రాఫిక్ అధికారులకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. జాతీయ రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ పనులు సాగుతుండడంతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి నరేష్ మాటాడుతూ, "మేడ్చల్ చెక్‌పోస్ట్ నుండి అత్వెల్లి వరకు రహదారి గుంతల మయం అయింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇప్పటివరకు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. వెంటనే గుంతలను పూడ్చి, ఫ్లైఓవర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి" అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం కొనసాగిస్తే నేషనల్ హైవేపై రాస్తారోకో చేపడతామని హెచ్చరించారు. ట్రాఫిక్ అధికారులు గుంతలను పూడ్చే పనులు ప్రారంభిం చామని, త్వరలో మొత్తం రహదారి సురక్షితంగా మార్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సింగ్ రావు, కొమురయ్య, వెంకటేష్, పూర్ణచంద్, ప్రశాంత్, పూజ తదితరులు పాల్గొన్నారు.




# కీసర, రంగారెడ్డి జిల్లాల్లో నకిలీ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ దాడులు

**చట్టవిరుద్ధంగా వైద్యం చేసిన 8 మందిపై కేసులు నమోదు**



**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):**
మేడ్చల్ జిల్లా కీసర గ్రామంతో పాటు రంగారెడ్డి జిల్లా కిస్మత్‌పుర, కందుకూరు ప్రాంతాల్లో నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (TGMC) ప్రత్యేక బృందం శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. కౌన్సిల్ వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. శ్రీనివాస్, సభ్యుడు డాక్టర్ ఇమ్రాన్ అలీ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో ఆధునిక వైద్యం (మోడర్న్ మెడిసిన్) పేరుతో చట్టవిరుద్ధంగా క్లినిక్‌లు నడుపుతున్న ఎనిమిది మందిని అధికారులు గుర్తించారు. వీరిలో కొందరు హాస్పిటల్‌ల మాదిరిగా బెడ్లు ఏర్పాటు చేసి రోగులకు అశాస్త్రీయ చికిత్సలు అందిస్తున్నట్లు వెల్లడైంది.

అధికారులు తెలిపారు, వీరిపై నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం (NMC Act) మరియు తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం (TMPR Act) ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్లు.

**పట్టుబడిన నకిలీ వైద్యులు:**
భవాని క్లినిక్ రమేశ్ (కిస్మత్‌పుర), హోప్ పాలీక్లినిక్ జ్యోతి (కిస్మత్‌పుర), కోట రాంబాబు (సుజాత మెడికల్ అండ్ జనరల్ స్టోర్, కీసర గ్రామం), భాస్కర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ భాస్కర్ (కీసర గ్రామం), మణికంఠ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కృష్ణరెడ్డి (కీసర గ్రామం), లైఫ్ సేవ్ మెడికల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ బండ్లగూడ (కీసర మండలం), లలిత క్లినిక్ వెంకటయ్య (కందుకూరు ఎక్స్ రోడ్డు), సరిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సరిత గౌడ్ (కిస్మత్‌పుర). ఈ సందర్భంగా డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, "అనధికారంగా వైద్యం చేసే నకిలీ వైద్యులపై చట్టప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల వరకు జరిమానా విధించబడుతుంది. ప్రజలు




ఇటువంటి వైద్యుల వద్ద చికిత్స తీసుకోవడం తమ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు అని గుర్తించాలి" అని హెచ్చరించారు. అలాగే, ప్రజలు తమ ప్రాంతాల్లో నకిలీ వైద్యులు లేదా RMP / PMP లు ఉన్నట్లయితే, వారి వివరాలను వెంటనే తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వాట్సాప్ నంబర్ 91543 82727కు పంపాలని విజ్ఞప్తి చేశారు.




# ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్...



**యాలాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) :** తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మార్వో కార్యాలయంలో దస్త్రాలను పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ పెండింగ్ ఫైల్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని,అందరూ ఉద్యోగులు తప్పక సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం యాలాల కేజీబీవీ పాఠశాలను తనిఖీ వంట పాత్రాలను పాఠశాలలో అన్ని తరగతి గదులను పరిశీలించి ఇంటర్ విద్యార్థులతో పాఠాలు చదివించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో వెంకటస్వామీ,డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఆర్ఐ వేణు, కార్యాలయం సిబ్బంది కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ మంగమ్మ, ఉన్నారు.





# లంబాడీ జాతిని కించపరుస్తూ మాట్లాడిన మైపతి అరుణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి...

**● గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్**




**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10)** లంబాడీలను కించపరిచి మాట్లాడిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టరిత చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజ్యాంగ బద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చబడ్డా లంబాడీలను కించపరుస్తూ వారి యొక్క మనోభావాలను దెబ్బతీస్తూ ఆడబిడ్డలను సైతం లెక్కచేయకుండా భద్రాచలం ఆత్మగౌరవ సభలో హేళన చేస్తూ మాట్లాడటం చాలా దుర్మార్గమని లంబాడీల ఆత్మగౌరానికి భంగం కలిగించిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేనియెడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన లు రాస్తారోకోలు నిర్వహిస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబా ద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రాథోడ్, జివిఎస్ కుల్కచర్ల మండలం అధ్యక్షులు నేనావత్ ప్రకాష్ నాయక్, జివిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో అంగవైకల్య నిర్మూళనకు పోలీయో చుక్కలు తప్పనిసరి

## ఈనెల 12న పల్స్ పోలీయోను చిన్నారుల తల్లిదండ్రులంతా సద్వినీయోగం చేసుకోవాలి

## మాడ్గుల పిహెచ్‌సిలో పల్స్‌పోలీయో విజయవంతంపై వైద్యసిబ్బందికి అవగాహనలో డాక్టర్ మోహన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): చిన్నారుల్లో అంగవైకల్య నిర్మూళనకు పోలీయోచుక్కలు తప్పనిసరి అని మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మోహన్ అన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలు అంగవైకల్యం బారినపడకుండ ఈనెల 12న అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని 5యేండ్ల పిల్లల వరకు నిర్వహించే పల్స్‌పోలీయోను సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలీయో విజయవంతంపై శుక్రవారం మాడ్గుల పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న చిన్నారులందరికి విధిగా పోలియో చుక్కలు పంపిణీ చేయాలని, ఇంకను ఎవరైనా మిగిలి వుంటే ఈనెల 13, 14 తేదిలలో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలీయో చుక్కలు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. మండల వ్యాప్తంగా 2204 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారందరికి నూటికి నూరుశాతం పోలీయో చుక్కలు వేసేలా కృషిచేయడం జరుగుతున్నట్లు డాక్టర్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, హెచ్ఇఓ, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): జల్ పల్లి సమస్యలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి జి వెంకటనారాయణ అన్నారు. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వివిధ విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో ఉన్న అధికారులు విధులు పట్ల అలసత్వం చేయకుండా, పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రెవెన్యూ విభాగంలో... పన్నుల వసుళ్లపై డూప్లికేట్, అండర్ అసెస్మెంట్ అంశాల కోసం వేర్వేరు రిజిస్టర్లను నిర్వహించాలని, టాక్స్ కాకుండా ట్రేడ్ లైసెన్స్ వంటి నాన్ టాక్స్ రెవెన్యూ వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. టాక్స్ వసూళ్లపై లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ భాగంలో... రహదారుల మరమ్మత్తులు, డ్రైనేజ్ మ్యాన్ హోల్ కవర్ల సంరక్షణపై అవసరమైన మరమ్మత్తుల పనుల కోసం కొత్త టెండర్లను సిద్ధం చేయాలని తెలిపారు. శానిటేషన్ విభాగంలో.... సిబ్బంది సమయానికి హాజరు అయ్యేలా చూడాలని, చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించి, చెత్తను చెత్త ట్రాలీలో వేసేలా చూడాలని అన్నారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ప్రాంతం శుభ్రంగా ఉండేలా, డ్రైనేజీ శుభ్రత పనులను పర్యవేక్షించాలన్నారు. అకౌంట్స్ విభాగంలో... జీతాల చెల్లింపు కార్యకలాపాల వివరాలు స్పష్టంగా ఉండే విధంగా, వేర్వేరు రిజిస్టర్ లను నిర్వహించాలని సూచించారు. పర్యావరణ




విభాగంలో... మొక్కల జీవనశాతం పెంచాలని, నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మెప్మా విభాగంలో... వీధి వ్యాపారుల పథకాలపై ఆన్లైన్ లావాదేవీలు జరిగేలా చూడాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో... అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని నిర్మాణాలకు ఆస్కారం ఇవ్వవద్దని, చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, డిఈ ఇఫ్రత్ ఆయేషా, ఆర్ఓ జ్యోతి రెడ్డి, మేనేజర్లు అర్షద్ అహ్మద్, వినయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ లు అబ్దుల్ హకీమ్, మహేష్, టీఎంసీ ఇంచార్జ్ శివకుమార్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో బిసి సేన ధర్నా

**- అన్ని పార్టీల బిసిలు మద్దతివ్వాలని జయ శ్రీకాంత్ పిలుపు - బీ సీ లకు మద్దతుగా రంగారెడ్డి జిల్లా ఏ ఐ ఎస్ ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:10): శుక్రవారం నాడు చౌదరి గూడెం మండల కేంద్రము లో నీ చౌరస్తా వద్ద మండల బి సి సేన పార్టీ రంగారెడ్డి జిల్లా బి సి సేన ప్రధానకార్యదర్శి జయ శ్రీకాంత్ మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య లాఅధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. జయ శ్రీకాంత్ మాట్లాడుతూ బి సి రిజర్వేషన్లపై నిన్న హైకోర్టు విధించిన స్టే కు వ్యతిరేకంగా ఈ రోజు చౌదరి గూడెం చౌరస్తాలో నిరసన తెలిపారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మా బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ జగదీశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. బీ సీ లకు 42. శాతం రిజర్వేషన్ల కు కట్టుబడి ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని జయ శ్రీకాంత్ కోరారు. మన రాష్ట్ర ము లో ఉన్న బి సి లు అందరూ కలిసి కట్టుగా ఇప్పుడు ఉద్యమించే సమయం ఆసన్నమైందని అమే తెలిపారు. మన హక్కు 42. శాతం బి సి రిజర్వేషన్లు సాధించేవరకు నిద్ర పోవద్దని అమే కోరారు.%ఎ%. బి సి ల జనాభాను బట్టి మనకు లెక్కప్రకారం 56. శాతం రిజర్వేషన్లు కల్పించా లి కానీ రాష్ట్ర ప్రభుత్వ ము కేవలం 42. శాతం రిజర్వేషన్లు రాష్ట్ర అసెంబ్లీలో చర్చ జరిపి అమలు చేసిన ప్రభుత్వం ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిన గౌరవం అని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం బి సి ల రిజర్వేషన్ల ఫైలును గవర్నర్ దగ్గరకు పంపించారు అని ఆమె అన్నారు. ఈ ట్టి ఫైలును పంపినప్పటి నుండి అగ్రకులాల వారు జీర్ణించకోలేకపోతున్నారు ఈ బిల్లు ను ఎలాగైనా ఆపాలని పెద్ద కుట్రతో రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఆమె తెలిపారు. నిన్న హైకోర్టు విధించిన స్టే కు వ్యతిరేకంగా ఈ రోజు నుండి మనం 42. శాతం రిజర్వేషన్లు సాధించే వరకు నిద్రపోకుండా కష్టపడి సాధించుకోవాలని జయ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. అనంతరం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ బి సి లకు వచ్చే 42. శాతం రిజర్వేషన్లు రజ్యాంగా బద్ధమైన ధి, ధర్మబద్ధమైన ది, చట్టబద్ధ మైనదని ఆకాష్ నాయక్ తెలిపారు. దయచేసి ఈ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకులాల వారు అడ్డురావద్దని



ఆయన సూచించారు.%అ%. ఈ రిజర్వేషన్లు సాధించుకొంటేనే మన విద్యార్థులకు కూడా పై చదువులలో వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఆకాష్ నాయక్ తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న బి సి ల హక్కుల సాధన కోసం ఈ పోరాటం సామాజిక న్యాయం కు, దర్మపోర టా ము కు ప్రతీక అని ఆయన అన్నారు. ఈ బి సి ల రిజర్వేషన్లు బి సి ల హక్కులు వాటిని ఏ అగ్రకుల నాయకులు తాకలేరని ఆకాష్ నాయక్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది అని ఆయన అన్నారు. కాని ఈ స్టే పేరుతో బి సి వర్గాలపై ఎలాంటి అన్యాయం జరగిన మేము విద్యార్థి ఉద్యమ నిర్వహిస్తామని హెచ్చరించారు.%అ%. ఇప్పటికైనా రాష్ట్ర గవర్నర్ కానీ, కేంద్రప్రభుత్వం చొరవ తీసుకుని బి సి లకు వచ్చే 42. శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ సిబ్బంది తో వచ్చి రాస్తారోకో లో పాల్గొన్న నాయకులతో మాట్లాడి ఎస్ ఐ విజయ్ అందరినీ సముదా ఇంచడము తో మేముధర్నాను విరమించా మని జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్, మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య, జిల్లా మీడియా అధ్యక్షుడు గిరిబాబు, గుణ్ణం పల్లి గ్రామ అధ్యక్షులు పి. కె రమేశ్, చిన్న కర్వ శ్రీనివాస్, అమృతం దామోదర్, కోందుర్గ్ అధ్యక్షురాలు విరాపురం అనిత, మండల బి సి సేన సభ్యులు కావాలి వెంకటేశ్, సాగర్, బలమని, పొట్టి లావణ్య, కన్నమల్లేస్, సుంకరి లక్ష్మి, సుంకరి శ్రీను, కన్నాజంగయ్య, మండల పరిధిలోని అన్ని పార్టీల బి సి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.?

# హార్టికల్చర్ సమగ్రాభివృద్ధి మిషన్‌తో రైతులకు మేలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10)ః హార్టికల్చర్ సమగ్రాభివృద్ధి మిషన్‌లో భాగంగా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు మున్సిపాలిటీ పరిధిలోని పల్గుట్ట వార్డులో పర్యటించారు. రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు, రైతులతో సమావేశమై హార్టికల్చర్ సమగ్రాభివృద్ధి మిషన్‌తో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తారని తెలిపారు. భారతదేశంలో తోటల వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పండ్లు, కూరగాయాలు, పూలు, ఔషద మొక్కలు, సుగంద ద్రవ్యాలు, తోట వృక్షాలు మొదలగు వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వినూత్న, హర్షిత, ప్రేసి, కీర్తన, శివానీ, మేఘన, మానస, భవన, రైతులు తదితరులు ఉన్నారు.

## రూపం ఏదైనా దేవుడు ఒక్కడే - అన్నవితరణలో జర్నలిస్ట్ కేపి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 10): మానవ సమాజంలో ఎన్నో కులాలు, మతాలు ఉంటాయని వారంతా వారి వారి ఆచార సాంప్రదా యాలకు అనుగుణంగా వివిద రూపాల్లో దేవుళ్లను పూజిం చినప్పటికి అందరికీ దైవం ఒక్కటేనని షాద్‌నగర్ సీనియర జర్నలిస్ట్ ఖాజాపాషా కేపి అన్నారు. శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా పట్టణంలోని గంజ్‌లో గల వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జర్నలిస్టు కేపి స్వంత ఖర్చులతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారికి అన్నదానం చేస్తే ఆ తృప్తి మరువలేనిదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, మనిషి ఏ పని చేసినా పట్టెడు అన్నం కోసమేనని గుర్తు చేశారు. సమాజంలో ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ వీలైనంత వరకు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లక్కాకుల రమేశ్, రాఘవేందర్ గౌడ్, సాయి, రాకేశ్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముద్విన్ బిజెపి నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన ముద్విన్ గ్రామానికి చెందిన సౌత సురేష్, పట్నం యాదయ్య, కానుగుల మహేష్, పుల్కారపు మహేష్, కావటి శేకర్ శివ యాదవ్, పుల్కారపు మల్లేష్, జంగం శివ పట్నం శ్రీకాంత్, కావటి రాజు, రామకృష్ణ, సుందూరి కృష్ణయ్య తదితరులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలపై బీఆర్ఎస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదు...

● వారి రహస్య బంధంతోనే రిజర్వేషన్లకు అటంకాలు
● కాంగ్రెస్ పార్టీతోనే బీసీ వర్గాలకు న్యాయం
● బషీరాబాద్‌లో హస్తం జెండా ఎగరడం ఖాయం
● కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ మహరాజ్

**బషీరాబాద్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):** బీసీలకు రిజర్వేషన్ల అమలులో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధిలేదని అర్థమై పోయిందని బషీరా బాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు వెంకటేష్ మహరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..... బీసీలకు మంచి జరగడం ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలే పోతున్నాయని అన్నారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల పై జరిగిన సుదీర్ఘ వాదనలు, కాంగ్రెస్ పార్టీ తరపున భారత దేశ ప్రముఖ లాయర్లులో ఒకరైన శ్రీ అభిషేక్ మను సంఘ్వి గారు బీసీ లకు 42% రిజర్వేషన్ ఎందుకు ఇవ్వాలో చాలా స్పష్టంగా న్యాయ స్థానానికి వివరించారు, కానీ దురదృష్టవ శాత్తు హైకోర్టు స్టే విధించడం విచారకరం అని అన్నారు. ఎంతో మంది 42% రిజర్వేషన్ల కోసం ఎన్నో బీసీ సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, దాదాపు 60 మంది దాకా అన్ని పార్టీలు ఇంప్లిఎడ్ పిటీషన్ వేయగా కేవలం బిఆర్ఎస్, బిజెపిలు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయలేరు ఇందులోనే వారి చిత్తశుద్ధి తెలుస్తుంది అని విమర్శించారు. రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డిలపై పూర్తి నమ్మకం ఉందని, బీసీలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతో నే అవుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.



హైకోర్టు అడిగిన అన్ని రకాల వివరాలు అందించి కోర్ట్‌ను ఒప్పించి వీలైతే సుప్రీం కోర్టుకి వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు ప్రభుత్వం చేపడుతున్న నమ్మకం మాకు ఉందని అన్నారు.

## జీవో9పై హైకోర్టు స్టే ప్రభుత్వ వైఫల్యం,

# బీసీల ఆత్మగౌరవానికి అవమానం

**- బీసీ నేత బి.ఆర్.కృష్ణ ముదిరాజ్**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):** స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యమైన నిర్వాహణ కారణంగా జీవో నంబర్ 9 పై హైకోర్టులో స్టే ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. ఆర్. కృష్ణ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపు వాదనలు శాస్త్రీయమైనవి, సమగ్రమైనవి కాకపోవడంతో బీసీల ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని, వారి రాజకీయ భవిష్యత్తును బజారుపడేలా చేసిందని ఆయన విమర్శించారు. దాదాపు రెండు సంవత్సరాలుగా కొలిక్కిరాని బీసీల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయిందని, ఇక గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో అభివృద్ధి ఆగిపోయి, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో శాస్త్రీయమైన, సమగ్ర వాదనలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి బీసీల రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలంటే, ప్రభుత్వం చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, ప్రధానమంత్రిని కలిసి, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై విపులంగా విన్నవించాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.

తమిళనాడు రాష్ట్రం మాదిరిగా, ఈ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చినప్పుడే రాజ్యాంగ భద్రత వస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలా చేస్తే బీసీల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారని, యావత్ బీసీ లోకం హర్షిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.



# ఆర్టిఐ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

● పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి
● ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్.టి.ఐ చట్టంపై అవగాహన కార్యక్రమం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,
మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): ఆర్టిఐ చట్టం - 2005పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి తెలిపారు. ఆర్. టి. ఐ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పరిగి తహసిల్దార్ కార్యాలయం లో ఆర్టిఐ అవగాహన సమావేశం నిర్వహించి పౌరులకు, కార్యాలయ ఉద్యోగులకు ఆర్టిఐ చట్టం-2005 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రభుత్వ పనితీరు బలోపేతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఆర్టిఐ వంటి చట్టాలు ప్రజలకు పారదర్శకత, బాధ్యత కలిగిన పరిపాలనను అందిస్తాయని అన్నారు. ప్రతి పౌరుడు చట్టపరంగా తన హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆర్టిఐ ఒక శక్తివంతమైన ఆయుధమన్నారు. పౌర సమాచార అధికారి/ డిప్యూటీ తహసీల్దార్



జి. విజయేందర్ మాట్లాడుతూ..... ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత పాటించడానికి ఆర్టిఐ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన పత్రాలు, ఫైళ్ల వివరాలు ఆర్టిఐ ద్వారా అధికారికంగా అడగవచ్చని తెలిపారు. ప్రజల హక్కులను తెలుసుకోవడమే కాకుండా వాటి అమలులో అవగాహన అవసరమని సూచించారు. కార్యక్రమ అనంతరం వారు ఆర్ టి ఐ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, గిర్దావర్, గ్రామ పాలన అధికారులు, కార్యాలయ సిబ్బంది , పరిగి మండల పౌరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

● ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ
సర్వసాధారణం దేవేందర్ రెడ్డి సేవలు మర్చిపోలేనివి
● మండల విద్యాధికారి రమేష్



**యాలాల, మేజర్ న్యూస్(అక్టోబర్ 10):** మండలం పరిధిలోని ఎనికేపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన దేవేందర్ రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ అధికారి రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి దేవేందర్ రెడ్డి అని వారి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. దేవేందర్ రెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, జనరల్ సెక్రటరీ రాములు,తపాస్ నాయకులు లక్ష్మీకాంత్ రావు, శ్రీనివాస్,స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సుధాకర్, గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గ్రామస్తులు,మండల ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై దాడే...

### సీఐటీయూ, ఐద్వా నాయకుల విమర్శలు




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి వ్యక్తిగతదేమీ కాదని, అది భారత రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్, బీజేపీలు చేసిన దాడి అని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత, ఐద్వా మండల కార్యదర్శి చలగొండ అరుణ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ పథకం ప్రకారమే జస్టిస్ గవాయ్‌పై దాడి జరిగిందని ఆరోపించారు. రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు కె. అలివేలు, సహాయక కార్యదర్శి కె. అనుసూయ, నాయకులు పార్వతమ్మ, భారతమ్మ, మీనా ఠాగూర్, అంతిమ, ప్రమీల, నర్సమ్మ, సోని, శాంతి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం...

▶▶ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి మోసం ▶▶ చట్టం చేయకుండానే ఎన్నికలకు వెళ్లడం కాంగ్రెస్ పార్టీ మైండ్ గేమ్

▶▶ బీసీలకు అన్యాయం చేసిన ఏ పార్టీని ఎన్నికల్లో గెలవనివ్వం చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి గొంతు కోసింది అని చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక తో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. బీసీలకు 42 శాతం ఇవ్వడానికి చట్టం చేయకుండానే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడావుడిగా బిసిలపై కపట ప్రేమ చూపారని అన్నారు. చట్టం చేయకుండా హడావుడిగా ఎన్నికలకు వెళ్లి బీసీలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బీసీలను నమ్మించడానికి ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. రాహుల్ గాంధీ బీసీ డిక్లరేషన్ ఎందుకు మాట ఇచ్చారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారంలోకి రావడానికి బీసీ బిడ్డలను వాడుకుందని అన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు బీసీలకు మద్దతు నిలిచాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం చట్టం చేయకుండా ఎన్నికలకు వెళ్లి, ఇతర పార్టీలపై నింద మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై బీసీ బిడ్డలంతా ఏకతాటిపై వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీలను మోసం చేసిన వారికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీసీ బిడ్డలను మోసం చేసిన ఏ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలువనివ్వమని తెలిపారు.

# వైన్‌షాపుల కొత్త టెండర్ల దరకాస్తుకు వారం రోజులే గడువు

▶▶ నాలుగు మండలాల పరిధిలోని 17 మధ్యం షాపులకు నేటి వరకు 17 దరకాస్తులే అందాయి ▶▶ టెండర్ వేయాలనే 21యేండ్ల వయసు నిండిన ఔత్సాహికులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాధ్ చౌహాన్






మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో మొత్తంగా 17 మధ్యం షాపులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొత్త టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. మాడ్గుల మండలంలో 3 వైన్‌షాపులు, ఆమనగల్లులో 6, కడ్తాల్‌లో 5, తలకొండపల్లి మండలంలో 3 వైన్‌షాపులకు గాను గతనెల 26 నుండి ఇప్పటి వరకు 17 దరకాస్తులు అందాయని, ఈనెల 18వరకు కొత్త టెండర్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈమేరకు శుక్రవారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇప్పటికే ఆయా వైన్ షాపులకు వివిధ సామాజికవర్గాలకు కేటాయించినందున ఆయా షాపులకు కొత్త టెండర్లు దాఖలు చేయాలనుకునేవారికి విధిగా 21 సంవత్సరాలు నిండి వుండాలని, ఒక్కో టెండర్ దరకాస్తు రుసుము 3లక్షల రూపాయలు (తిరిగి చెల్లించబడనివి), ఒక్క దరకాస్తు దారుడు ఎన్ని దరకాస్తులైనా చేసుకునే వీలుందని సి.ఐ వివరించారు. ఈ మేరకు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో మధ్యం షాపులకు సంబంధించిన కొత్త టెండర్ల సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఏవైనా సలహాలు, సూచనల కొరకు 8712658742 నంబర్‌కు గాని 9000571671 నంబర్‌కు గాని ఫోన్ చేయాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.

## తారామతి పేటలో మొసలి కలకలం -భయందోళనకు గురైన గ్రామస్తులు



అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 10: హైదరాబాద్ శివారు ప్రాంతం రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తారామతిపేట మొసలి కలకలం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం

ఔటర్ సర్వీస్ రోడ్డు తారామతి పేట గ్రామం నుంచి మూసీలోకి వెళ్లే కాలువ పక్కన ముసలి ఉన్నట్లు గురువారం రాత్రి 2 గంటల సమయంలో స్థానికులు గమనించారు. వెంటనే స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఇద్దరి పోలీసులు సిబ్బంది అక్కడికి చేరుకుని మొసలికి కాపలా ఉన్నారు. తెల్లవారుజమున పోలీసులు అటవీశాఖ అధికారులు సమాచారం అందించడంతో వారు వెంటనే ఘటన స్థానికి చేరుకునే సరికి మొసలి తారామతిపేట్? గ్రామంలో ప్రవేశించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పోలీసులు, అటవీశాఖ అప్రమత్తం అయి మొసలిని పట్టి బంధించి జూ పార్కుకు తరలించడంతో గ్రామస్తులు ఊరిపి పీల్చుకున్నారు. ఈ మొసలి 12 ఫీట్ల పొడవు..120 కిలోల బరువు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## మాదకద్రవ్యాలకు అలవాటుపడితే జీవితమంతా అంధకారం

▶▶ కొత్తబ్రాహ్మణపల్లి రెయిన్‌బో స్కూల్‌లో మాధకద్రవ్యాల నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ▶▶ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించిన సి.ఐ వేణుగోపాల్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): మాదక ద్రవ్యాలకు అలవాటుపడితే జీవితమంతా అంధకారమే అవుతుందని మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. బ్రతుకులను ఛిద్రం చేసే మాధకద్రవ్యాలను నియంత్రించడం విద్యార్థులు, యువజన సంఘాలు, విద్యావంతులంతా బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు.మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాలలో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ మంతాపురం జగన్ ఆధ్వర్యంలో విద్య ప్రాముఖ్యత, మాదక ద్రవ్యాల నియంత్రణ పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐ రాఘువేందర్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంతాపురం జగన్ మాట్లాడుతూ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆడపిల్లలు– విద్యా భవిష్యత్తు, మాదకద్రవ్యాలు– సమాజంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శాలి అడ్విన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నా పిల్లలతో సమానం

▶▶ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి ▶▶ గురుకులాన్ని సందర్శించిన ఎంఈవో చంద్రశేఖర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 10): గురుకులంలో చదువుతున్న విద్యార్థులంతా తన సొంత బిడ్డలతో సమానమని వారికి ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వనని కేశంపేట మండల మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి అన్నారు. గురువారం రోజు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి హర్షవర్ధన్ ఫినాయిల్ తాగిన వ్యవహారంలో మీడియా షాద్‌నగర్ పట్టణంలో ఉన్న కేశంపేట మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను సందర్శించింది. అక్కడి వాస్తవ పరిస్థితులను ఇతర విద్యార్థులతో పాటుగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో కేశంపేట మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ గురుకులాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను, జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థుల చదువు, వారి సౌకర్యాలు, బోజన వసతుల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థి హర్షవర్ధన్ ఇంటినుండి హాస్టల్‌కు వచ్చిన వెంటనే తన స్నేహితుడైన వీరాంజనేయులుతో తనకు ఇక్కడ చదువుకోవాలని లేదని ఫినాయిల్ తాగుతానని ముందే చెప్పినట్లు గుర్తించారు.ఇందుకు తగ్గట్లుగానే ఫినాయిల్ కలిపిన వాటర్ బాటిల్‌ను తన స్నేహితుడి సహాయంతో తన వద్దకు చేర్చుకున్న వీడియోలు సిసి కెమెరాలలో రికార్డు అయినట్లు గుర్తించారు. గతంలో కూడా రెండు సార్లు హర్షవర్ధన్ గురుకులం నుండి పారిపోయినట్లు తెలుసుకున్నారు. చదువుకోవడం ఇష్టం లేకనే విద్యార్థి ఇలాంటి పనికి ఒడిగట్టాడని, ఇందులో సిబ్బంది, నిర్వాహకులకు ఎలాంటి సంబంధం లేదనే విషయాన్ని గుర్తించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని , పట్టుదలతో శ్రమిస్తే భవిష్యత్ బంగారు మయ మవుతుందని ఈ సందర్భంగా ఎంఈవో చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

"బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం"






బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో, బసవ తారకం ఇండో%–%అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల చైర్మన్, మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తిస్తారని, క్యాన్సర్ వ్యాధి చిన్నారుల నుంచి పెద్దల వరకు వ్యాపిస్తున్న నేపథ్యంలో ముందస్తు గుర్తింపు ఎంతో ముఖ్యమని తెలిపారు. దాదాపు 500 మంది సిబ్బందికి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారని వెల్లడించారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ స్క్రీనింగ్ సెంటర్ హెచ్.ఓ.డి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే మందులతో నయం చేయగలమని, వ్యాధి గమనించకుండా చివరి దశకు చేరే ప్రమాదం ఉండటంతో, ఈ శిబిరం వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్లు ప్రభాకర్, రేణుక, ప్రవళిక, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ సునీత, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత వైద్య సేవలు అందించడంలో బసవతారకం హాస్పిటల్ చేసిన సహకారం కార్యక్రమానికి విశేషంగా నిలిచిందిని కొనియాడారు.

# గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో భూ ఆక్రమణ బీభత్సం

● కొనుగోలు దారుల ప్లాట్లపై భూ మాఫియాల దృష్టి
● అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్,10):

జీవితాంతం కష్టపడి పైసాపైసా కూడబెట్టుకుని ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసిన గ్రీన్‌ఫీల్డ్ కాలనీ ప్లాట్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రీ చేసుకున్న తమ స్థలాల్లోకే ప్రవేశం నిరోధించబడుతుండటంతో కొనుగోలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ ఆక్రమణదారులు అధికారులను ఆశ్రయించి తమకే అనుకూలంగా హద్దులు పాతించు కుంటుండటం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం ఈ విషయం పై మీడియా ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

వివరాల్లోకి వెళితే,.. మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ మండలం, ఖానాజీగూడ రెవెన్యూ పరిధిలోని గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో సర్వే నంబర్లు 373, 375, 376, 378, 379, 385, 386ల్లో గ్రామ పంచాయతీ 1987లో లేఅవుట్‌ను ఆమోదించింది.



అనంతరం 1989%-%92 మధ్యకాలంలో సయ్యద్ అక్బర్ నిజాముద్దీన్ నుండి దాదాపు 800 మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. చాలామంది ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని 30 ఏళ్లుగా నివసిస్తున్నారు. అంతేకాక, జీ.ఓ. నంబర్ 166 కింద క్రమబద్ధీకరణకు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు ప్రశాంతంగా ఉన్న ఈ కాలనీలో భూ వివాదం కొత్త మలుపు తిరిగింది. సర్వే నంబర్ 385/ఎ/2లో ఎస్.సంజీవ రెడ్డికి 1.28 ఎకరాలు, సర్వే నంబర్ 385/ఎ/1/2లో ఎస్.మోహన్ రెడ్డికి 1.06 ఎకరాలు కేటాయిస్తూ అప్పటి తహసీల్దార్ పాస్‌బుక్‌లు జారీ చేశారు. ఈ చర్యను సవాల్ చేస్తూ ప్లాట్ యజమానులు కోర్టును ఆశ్రయించగా, 2025 ఫిబ్రవరి 10న హైకోర్టు ఆ పాస్‌బుక్‌లను రద్దు చేసింది.

అయినా కూడా, సంజీవ రెడ్డి, మోహన్ రెడ్డి లు హైకోర్టు తీర్పును పట్టించుకోకుండా గ్రీన్‌ఫీల్డ్ కాలనీ సర్వే నంబర్ 385లోని కొన్ని ప్లాట్లను బలవంతంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్లాట్ యజమానులు ఆరోపిస్తున్నారు. జిల్లా సర్వే శాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో కూడా హద్దులు ఆక్రమణదారులకే అనుకూలంగా పాతారని వారు తెలిపారు. గ్రీన్‌ఫీల్డ్ కాలనీ సొసైటీ జనరల్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,.. "సర్వే నంబర్ 385లో సంజీవ రెడ్డి, మోహన్ రెడ్డి లు ఇంతకుముందే వెంచర్ చేసి అమ్మేశారు. ఇప్పుడు మళ్లీ అదే భూమిని మాకు చెందిన ప్లాట్లుగా చూపించి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం, జిల్లా అధికారులు జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ రాకుండ చేసింది ...

# బీజేపీ -బీఆర్ఎస్ పార్టీలే



– తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అక్టోబర్ 10):

బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు రాకుండా చేసింది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలేనని కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజక వర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎవరి ఎన్ని కుట్రలు చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్ పార్టీ తగ్గేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల విషయంలో హై కోర్టు స్టే ఇవ్వడం జరిగిందని, దీనికి కారణం ఈ రెండు పార్టీలు మూల కారణం అన్నారు. బీసీల యొక్క రాజ్యాధికారం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి అంత ఇంత కాదన్నారు.ముఖ్యంగా కుల గణన చేసి బీసీల యొక్క వాటాలను తీర్చి అడినెన్స్ రూపంలో బీసీలకు రాజ్యాదికారం కట్టె విదంగా ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. బీసీల రాజ్యాదికారం కోసం డీల్లిలో ధర్నాలు కూడ నిర్వహించడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ అమోదించక పోవడానికి కేంద్రంలోని బీజేపీ పార్టీ అన్నారు. బీసీ రిజర్వేషన్‌లపై హై కోర్టులో కేసులు వేయించింది ఆ పార్టీలు అని పెర్కోన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉందన్నారు. 42శాతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గెదిలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చేప్పడం ఖాయమన్నారు.బీసీల సమస్యలపై నిజమైన నిబద్ధత ఉంటే బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలు కోర్టుల్లో ఇంప్లేడ్ పిటీషన్ ఎందుకు వేయలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలపై చిత్త శుద్ధి ఉంటే బీసీలకు జరుగుతున్న అన్యాయం పై ఎందుకు అడుగటం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీలకు ఒక్క న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సహసకానికి ఓడి గడుతే రెండు పార్టీలు కాల్లు పట్టి గుంచి బీసీలను అన్యాయం చేస్తుందని తెలియచేశారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేతో బహుజనుల ఆవేదన

● ప్రభుత్వాలు స్పందించకపోతే బంద్‌కు పిలుపునిస్తాం - గోదా అరుణ్ యాదవ్

మేడ్చల్,మేజర్ న్యూస్ అక్టోబర్, 10):

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బహుజన వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ, "42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల కుట్ర. జీవో నంబర్ 9 నిలబడదని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది" అని ఆరోపించారు.

మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై విద్యార్థులు ధర్నా, రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం




చేశారు. "సమాజంలో 56 శాతం ఉన్న బీసీలను విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో అణగదొక్కే ప్రయత్నం జరుగుతోంది. ఇది బహుజన ఆత్మగౌరవంపై దాడి" అని ఆయన తెలిపారు.

ప్రభుత్వము స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ పరిధిలోని పలు కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధ్యక్షుడు గౌటే గోపాల్

# జన్మదిన వేడుకలు ఘనంగా

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుభాకాంక్షలు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): మూడు చింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు గౌటే గోపాల్ జన్మదిన వేడుకలు శుక్రవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గౌటే గోపాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మయ్య, సాయిరెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 10 ): దైవ చింతన అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మయ్య, సాయిరెడ్డి అన్నారు. కొడంగల్ మండల పరిధిలోని సంగాయిపల్లి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణంలో శ్రీ వాసవి రెడిమిక్స్ యజమాని కటకం శివకుమార్‌గుప్త కాంక్రీట్ మిషన్ ద్వారా శుక్రవారం స్లాబ్‌ను వేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి, శ్రీశైలం, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకులు

## మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆరోపణ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 10): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డంకులు సృష్టిస్తున్నాయని శుక్రవారం తూముకుంట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎద్దు నాగేష్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీల ఏకగ్రీవ సమ్మతితో అసెంబ్లీలో ఆమోదింపజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. అన్ని పార్టీలు చర్చించి తీర్మానం చేసినప్పటికీ, కులగణన నివేదికపై గవర్నర్ సంతకం చేయకుండా బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తుంకి రమేష్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా దోసకాయల వెంకటేష్ నూతనంగా నియమితులైనందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కు తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాండూరులో "దద్దరిల్లిన బీసీల ధర్నా"....



● బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టేకు నిరసనగా ధర్నా ● అగ్రవర్ణాల కుట్రలో భాగమే స్టే ● రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం బహుజనుల బతుకులు ఆగమే ● పిట్టల దొర రేవంత్ రెడ్డికి పిటిషనర్‌ను అడ్డుకునే శక్తి లేదా

● ధర్నాలో గర్జించిన రాజ్ కుమార్

తాండూరు ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): బీసీ రిజర్వేషన్‌లకు సంబంధించి హైకోర్టు స్టే ఇవ్వడంతో శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ లో బీసీ లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టి ధర్నా చేశారు. జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీలు నిరసనకు దిగారు. తాండూరు లోని ప్రధాన ప్రాంతాలలో నిరసన చేపట్టి అంబేద్కర్ చౌక్‌లో ధర్నా చేపట్టారు. ఈ ధర్నా బీసీలతో దద్దరిలింది.ఈ సందర్భంగా బీసీ సంఘం నేత రాజకుమార్ మాట్లాడుతూ..... అగ్రకులాలు పన్నిన కుట్ర లో భాగంగానే హైకోర్టు లో స్టే వచ్చింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయంగా బలమైన వాదనలు వినిపించలేదు అని రాజ్ మండి పడ్డారు.కోర్టు లో పిటిషన్ వేయకుండా మాధవ రెడ్డి అనే రెడ్డి జాగృతి నేతను అడ్డు కునే శక్తి సీఎం రేవంత్ రెడ్డి కి లేదా అని ఆయన ప్రశ్నించ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను స్వార్థరాజకీయాలకోసం వాడుకుంటు న్నారు అని అన్నారు. బీజేపీ బీ ఆర్ ఎస్ పార్టీ లు ఎందుకు ఇంప్లిడ్ పిటిషన్ లకు రాలేరు అని అన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కాపుపెద్దలు, అగ్రకుల ల వారిపై మండి పడ్డారు. ఆ వర్గాలకు చెందిన వారు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడ్డారు అని ఆరోపించారు.నోటి కాడికి వచ్చిన ముద్దను అడ్డుకున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నేతలు, రాష్ట్ర బీసీ కార్యదర్శి సయ్యద్ సుకుర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల ,కార్యదర్శి విజయలక్ష్మి, జగదీశ్వరి,పెద్దేముల్ మండల అధ్యక్షురాలు శివ లీల,బీసీ సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్,బీసీ సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ,నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, ముద్రాజ్ సంఘం కార్యదర్శి రాము, బిసి యువ నాయకులు పరమేష్, మంతటి రాజు, బాబు మల్కాపూర్, యాసర్, టైలర్ రమేష్, జావీద్ జుంటుపల్లి వెంకట్, శివ, అరుణ్ రాజ్ సురేష్, అంజద్ అలీ భాష, సిబి వినోద్, నందు,పాండు ముదిరాజ్ ధర్నాలో బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుట్టినరోజు వేడుకలు...

● జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ● కేక్ తినిపించి కలెక్టర్ కు విషెస్ తెలిపిన జిల్లా అధికారులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జన్మదిన వేడుకలు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఘనంగా జరిగాయి. కలెక్టర్ జన్మదిన వేడుకలను అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ సుధీర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు అందరూ కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేక్ కట్ అందరితో ఆనందంగా గడిపారు. కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, జిల్లా అధికారులు మాధవరెడ్డి, వెంకయ్య, సత్తార్ ,సిపిఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్, మైనింగ్ ఏడి సత్యనారాయణ, పంచాయత్ రాజ్ ఈఈ ఉమేష్, కరెక్ట్ రేట్ ఏవో, తహసిల్దార్లు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

● అందెల శ్రీరాములు యాదవ్

● బిజెపిలో చేరిన టీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు



**మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):** వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గొల్లూరు గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా రాజ్ భూపాల్ గౌడ్, శ్రీరాములు యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో వివిధ పార్టీల నాయకులు కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హస్టల్‌లో ఇష్టం లేదని ... - మహాత్మాజ్యోతిబాపూలే

## పాఠశాల భవనంపై నుండి దూకిన విద్యార్థి

● విద్యార్థికి స్వల్ప గాయాలు

● పెద్దేముల్ మండల మంబాపూర్ జ్యోతిబాపూలే పాఠశాలలో ఘటన

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అక్టోబర్ 10):** తల్లి తండ్రులను వదిలి హస్టల్ (వసతి గృహం)లో ఉంటూ చదువుకోవడం ఇష్టం లేదని ఓ విద్యార్థి మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాల భవనం పై నుండి దూకి గాయాల పాలైన సంఘటన శుక్రవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలానికి చెందిన ఓ విద్యార్థి పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామ శివారుల్లోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో గత సంవత్సరం 5వ తరగతి పూర్తి చేసి ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నాడు. దసరా పండుగకు ఇంటికి వెళ్లి ఈ నెల 7 (మంగళవారం) పాఠశాలకు వచ్చా డు. వచ్చిన వెంటనే తనకు హస్టల్‌లో ఉండి చదువు కోవడం ఇష్టం లేదని తల్లి తండ్రులతో మారాం చేశా డు. అయితే గత సంవత్సరం ఇక్కడనే చదువుకున్న నీరు ఇప్పుడు ఎందుకు వద్దంటున్నావని పలు మార్లు తల్లి తండ్రులు అడిగారు. నీకు మంబాపూర్ మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలల్లో ఇష్టం లేకపో తే వచ్చె ఏడాది నుండి నీకు ఇష్టం వచ్చిన చోట చదువుకోవాలని సముదా యంచి మంగళవారం గురుకుల పాఠశాలకు తల్లి తండ్రులు పంపించా రు.మూడు రోజుల పాటు చదువుకుంటు, స్నేహితు లతో బాగానే ఉన్నాడు. శుక్రవారం ఏది ఆలోచించు కున్నడో కాని పాఠశాల భవనం మొదటి అంతస్తు పై నుండి దుకేశాడు.



దీంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గుర్రై వెంటనే మంబాపూర్ బస్టాండ్‌లో ఉన్న ఆటోను పిలపించి తాండూరు పట్టణ రాజీవ్ కాలని సమీపంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని తల్లి తండ్రులకు సమాచారం అందచేసి, తల్లి తండ్రులు వచ్చె వరకు ఉపాధ్యాయులు అక్కడనే ఉండి వైద్యం చేయించారు. ప్రస్తుతం విదార్థికి ఏలాంటి ప్రమాదం లేదని వైధ్యులు సూచించినట్లు తల్లి తండ్రులు పెర్కోన్నారు. విద్యార్థికి స్వల్ప గాయాలు కావడంతో తాండూరు పట్టణ రాజీవ్ కాలని సమీపంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అక్కడనే ఉండి చికిత్సలు చేయిస్తున్నారు.

## రికార్డు సృష్టించిన శాన్వి లట్టాల



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) ః కర్ణాటక లోకి బెంగుళూర్‌లో కర్ణాటక బ్యాడ్మిం టన్ అసోసియేషన్ వారు 7వ తేది అక్టోబర్ నుండి 12 వరకు నిర్వహిస్తున్న అండర్ 13 ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025లో మణికొండ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమి క్రీడాకారిని శాన్వి లట్టాల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడాకారిని అన్య పుందిర్‌తో జత కట్టి డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో మెయిన్‌డ్రాకి అర్హత సాధించిందని మణికొండ మ్యాచ్ పాయింట్ చైర్మన్ మరియు హెడ్ కోచ్ వేణు ముప్పాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగల్స్‌లో మొదటి రౌండ్‌లో తెలంగాణ క్రీడాకారిని ఆయుషిమీద 15/10, 15/13స్కోర్‌తో మరియు సెకండ్ రౌండ్‌లో కర్ణాటక క్రీడా కారిని సమైరా మిశ్రా మీద 15/06, 15/07 స్కోర్‌తో వరుస సెట్స్‌లో విజయం సాధించిందన్నారు. ఫైనల్ రౌండ్‌లో తమిళనాడు క్రీడాకారిని మిత్రా కిరుబాకరణ్ చేతిలో కొద్దిలో చేజార్చుకుందన్నారు. చిన్నవయసులోని 10 సంవత్సరాల శాన్వి లట్టాల అండర్ 13 ఆల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నమెంట్ గర్ల్స్ డబుల్స్‌లో మెయిన్ డ్రాకి అర్హత సాధించి రికార్డు సాధించిందన్నారు.

## మండల ఏఓగా జి. వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10) : మండల వ్యవసాయ అధికారిగా జి .వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ఏఓగా పనిచేసిన శ్రీలత ఏడీఏ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏఓ వెంకటేష్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం నుంచి బదిలీపై మంచాలకు వచ్చానని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేయడమే తన లక్ష్యమని, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను, సాంకేతికతను రైతులకు అందించేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పనివేళల్లో కార్యాలయంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. రైతులకు సకాలంలో సమాచారం, సలహాలు అందించడం ద్వారా వారి ఉత్పాదకతను పెంచేందుకు పాటుపడతానని అన్నారు.



మండల ఏఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు...

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్

**యాలాల, మేజర్ న్యూస్(అక్టోబర్ 10):** బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్ అన్నారు.తాండూరు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు అమలుపై హైకోర్టు స్టే విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.సమాజంలో బీసీలు 56% ఉన్నప్పటికీ,రిజర్వేషన్లపై అడ్డంకులు వేసి,రాజకీయ అధికారం నుంచి వారిని దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.జీవో 9కి హైకోర్టు స్టే విధించడంతో ఈ దోపిడీ రాజకీయాల కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ మహిపాల్ మాట్లాడుతూ...బీసీల రిజర్వేషన్లపై బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుంకులు చోటు చేసుకున్నాయని అన్నారు.




బీసీలకు రిజర్వేషన్ల అమలులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని అన్నారు.అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి.. గవర్నర్‌కు పంపించడం జరిగిందన్నారు.కేంద్రం ఆమోదించకపోవడంతో అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. బీసీలు నిరాశకు గురికావద్దని అన్నారు.పార్టీ అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,యాలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేస్తాం...

### ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బిజెపి వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...., బిజెపి పార్టీ గతంలో కంటే ఇప్పుడు చాలా బలపడిం దన్నారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానం గెలిచినట్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని తెలిపా రు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఫలాలు సామా న్యులకు అందుతున్నాయని పేర్కొన్నారు. హై కోర్టు స్టే ముగిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సం స్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడుతుందని, గ్రామీణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని చెప్పారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శు ద్ధి లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సురేందర్, సూర్యప్రకాష్ ప్రశాంత్, రఘు, మోహన్ రెడ్డి, గొడుగు సుధాకర్, శ్రీకాంత్, అశోక్ ,ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెడిసిటీలో వైభవంగా స్నాతకోత్సవ సంబరాలు

### ● సేవలో కరుణ, నైతికత పాటించండి ● డాక్టర్ కె. కృష్ణయ్య సూచన



**మేడ్చల్,మేజర్ న్యూస్(అక్టోబర్, 10):**
మేడ్చల్ జిల్లా ఘన్‌పూర్‌లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 2కే19 బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శుక్రవారం రోజు సాంప్రదాయ గ్రాడ్ వాక్‌తో ప్రారంభమైన ఈ వేడుక విద్యార్థుల జీవితంలో గర్వకారణమైన మైలురాయిగా నిలిచిం ది. ఈ 2కే19 బ్యాచ్ కాంపిటెన్సీ-బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ కరికులం కింద పట్టభద్రులైన తొలి బ్యాచ్ కావడం విశేషం.సాంప్రదాయబద్ధమైన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సీఈఓ డాక్టర్ కె. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ, "వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు, అది మానవసేవ. రోగుల పట్ల కరుణ, నైతికత, నమ్మకంతో వ్యవహరించడం ప్రతి వైద్యుడి బాధ్యత. వైద్యుడి విలువ డబ్బుతో కాదు, రోగుల పట్ల చూపే మానవతతో కొలవబడుతుంది" అని సూచించారు. రోగి-వైద్యుల మధ్య నమ్మకం కోల్పోవడం అనేక సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, ఆ నమ్మకాన్ని కాపాడుకోవడం వైద్యుల ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు. తరువాత వేదికపై ప్రముఖులు పట్టభద్రులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు ఫలకాలు అందజేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన డాక్టర్ శరణ్, డాక్టర్ సాక్షి, డాక్టర్ నికితా, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ఈశ్వర్య మరియు డాక్టర్ ఆకాంక్షలను బంగారు పతకాలతో సత్కరించారు. వీరిలో డాక్టర్ సాక్షి బ్యాచ్ ఉత్తమ విద్యార్థిగా గోల్డ్ మెడల్ అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, అధ్యక్షుడు, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ప్రొఫెసర్ ఈనాక్షి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో స్నాతకోత్సవ వేడుక ఉత్సాహభరితంగా కొనసాగింది.



# కీటకాల నివారణకు స్టిక్కి, పెరోమోన్ ట్రాప్స్ దోహదం

### ● మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 10):** పత్తి, కంది, వరి పంటల్లో కీటకాల నివారణకు స్టిక్కి, పెరోమోన్ ట్రాప్స్ (జిగురు అట్టలు) దోహదపడతాయని మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి తెలిపారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఐసాక్ హెరాల్డ్, రైతులు శ్రీనివాస్, మోహన్, మోహన్‌రెడ్డి, రాములు, శ్రీకాంత్‌తో కలిసి పంటలను పరిశీలించారు. స్టిక్కి, పెరోమోన్ ట్రాప్స్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానంతో పంట పొలాల్లో చీమలు, తెల్ల దోమలు, త్రిప్స్ లాంటి పురుగులను ముందుగానే గుర్తించవచ్చు అన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గింపు, కీటకాల సంఖ్య తగ్గడంతో రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించవచ్చు అన్నారు. వ్యయ నియంత్రణ, పురుగు మందుల ఖర్చు తగ్గి రైతులకు ఆర్థిక లాభం చేకూరు తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, రసాయనాల వాడకం తగ్గడంతో పర్యావ రణం, మట్టి ఆరోగ్యం కాపాడుకోవచ్చు అన్నారు. రైతులు తప్పనిసరిగా పంట పొలాల్లో ఉపయోగించాలని సూచించారు.

# ఆకట్టుకున్న వెజిటేబుల్ మార్కెట్ ప్రోగ్రాం..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10)** కుల్కచర్ల మండల కేంద్రంలోని న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన వెజిటేబుల్ మార్కెట్ ప్రోగ్రాం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మార్కెట్ ను తలపించేలా కూరగాయలను ఏర్పాటు చేసుకొని కూరగాయల ద్వారా లభించే పౌష్టిక పదార్థాల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ హాజరై మాట్లా డుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు కొలమానాలు, ఖర్చులు, బకాయిలు వంటి విషయాలపై అవగా హన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, కరస్పాండెంట్ విజయ్ రెడ్డి, సుప్రియ రెడ్డి, ప్రిన్సిపాల్ అర్చన పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో అక్కా, చెల్లెలు ప్రతిభ



**బహుమతులు అందుకుంటున్న ప్రణీత, ఐశ్వర్య**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10)**
స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్ కం టోర్నమెంట్ లో అండర్ 17 గర్ల్స్ విన్నర్ అండర్ 17 డబుల్, అండర్ 14 గర్ల్స్ డబుల్, మరియు సింగల్ విన్నర్స్ ను కరణం వెంకట్రావు మెమోరియల్ స్కూల్ విద్యార్థులు అక్కా ప్రణీత, చెల్లి ఐశ్వర్యాలు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించి ఈనెల చివరిన జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. కాగా మారుమూల ప్రాంతం నుండి ఓకే కుటుంబానికి చెందిన అక్క, చెల్లెలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): యాచారం మండల కేంద్రం లోని సాయి శరణం గార్డెన్ లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల విద్యాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ఆదర్శ వంతమైన జీవనం సాగిస్తూ సమసమాజ స్థాపన లో ఉపాధ్యాయులు అందరికి ఆదర్శ ప్రాయంగా నిలవాలని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు రూపు దిద్దుకుంటుందని, విద్యార్థుల భవిష్యత్ మార్చే గొప్ప ఉద్యోగం తమదని, విద్యార్థుల ప్రయోజనమే లక్ష్యంగా అందరు ఉపాధ్యాయులు నడుచుకోవాలని వివరించారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత పెంపొందించడానికి అందరు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ అవార్డు ప్రధానోస్సవం మరింత బాధ్యతను పెంచిదని, విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తమ శక్తి వంచన తో కృషి చేస్తామన్నారు. తమకు అందించిన ప్రశంసాపత్రాలు,మెమొంటోలు తమకు నిత్యం ఎక్కువ భాద్యత ను గుర్తు చేస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాచారం ప్రధానోపాధ్యాయులు నరసింహ, మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ, చింతపట్ల ప్రధానోపాధ్యాయులు శోభా దేవి, మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పిఆర్టియు, టిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలేష్ గౌడ్, యాదగిరి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, ధనరాజ్ , ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, లింగయ్య, తాపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీజె%శీ%దర్ రెడ్డి, మల్లేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,ఎం ఆర్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాహితానికి దోహదం చేసే దైవకార్యక్రమాలకు సంపూర్ణ సహకారం

- రాజీవ్‌నగర్‌తాండలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ దంపతుల రూ.10లక్షల సొంత నిధులతో తుల్జాభవానీ ఆలయ నిర్మాణం
- శుక్రవారం ప్రారంభమై ఈనెల 12వరకు ఆలయంలో కొనసాగనున్న విగ్రహప్రతిష్టాపణోత్సవాలు
- తొలిరోజు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): సమాజంలో శాంతికి, ప్రజాహితానికి దోహదం చేసే దైవ కార్యక్రమాలకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు అన్నారు. రాజీవ్‌నగర్ తాండవాసుల కోరికమేరకు తమ సొంత నిధులు 10లక్షల రూపాయలు వెచ్చించి తుల్జాభవానీ ఆలయ నిర్మాణంతో పాటు అమ్మవారి విగ్రహమూర్తులను సమకూర్చినట్లు వారు వివరించారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి రాజీవ్‌నగర్‌తాండలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ దంపతుల రూ.10లక్షల సొంత నిధులతో నిర్మించిన తుల్జాభవానీ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరై ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైదపండితులు మురుకుంట్ల శ్రీనివాసశర్మ, వెంకటేశ్వరశర్మల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం 10 గంటల నుండి గణపతిపూజ, పుణ్యహావాచనం, పంచగవ్యప్రాసన, అఖండ దీపారాధన, సాయంత్రం 4 గంటల నుండి అగ్నిప్రతిష్ట, మండపారాధన, వాస్తు హోమం, జలాధివాసం, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టు కిషన్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ కొల్కులపల్లి గ్రామ పంచాయతిలోనే కాకుండ మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో దైవ కార్యక్రమాలకు తోడ్పాటునిస్తూ ప్రజల్లో భక్తిభావాల పెంపుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్‌నగర్ తాండలో ఈనెల 12న నిర్వహించనున్న తుల్జా భవానీ మాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు కల్వకుర్తి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారీ మేరావత్ పంతునాయక్, ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు మేరావత్ రమేష్‌నాయక్, మేరావత్ సంతోష్‌నాయక్, బిక్కునాయక్, మంగ్యా, మత్రునాయక్, నర్సింహ్మనాయక్, హూన్నానాయక్, లాలుప్రసాద్‌నాయక్, మట్యా, తుల్చానాయక్, మోతిలాల్, మున్నానాయక్, సోమ్లానాయక్, గోపాల్‌నాయక్, సూర్యనాయక్, మేగ్యనాయక్, చందర్‌నాయక్, శివరాంనాయక్, గాంగ్యనాయక్, గోప్యనాయక్,దుగ్రియా నాయక్, శివశంకర్‌నాయక్, నాన్కు, మారోనీ, చిట్టి, శాంతి, లక్ష్మి తదితరులతో పాటు కొల్కులపల్లి గ్రామ మాజీ కోఅప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లో శ్రీవారాహి ఫర్నీచర్ షాప్ ప్రారంభం

"ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారాహి ఫర్నీచర్ షాప్ ప్రారంభోత్సవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బిఎంసి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ఆమె చేతుల మీద ప్రారంభించారు.

ఈ సందర్భంగా పారిజాతా రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సౌకర్యాలతో నూతన ఫర్నీచర్ షాపులు ప్రారంభమవడం స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, వ్యాపార అభివృద్ధి ప్రాంత ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తుందని, షాప్ యజమాన్యాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, పొరెడ్డి సురేందర్ రెడ్డి, రమేశ్, సురేష్, మహిపాల్ రెడ్డి, నాగరాజు, గ్రీన్ రిచ్ కాలనీ అధ్యక్షులు రమాకాంత్, మహిళా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దాతల సహకారం

-కమలమ్మ గుణం దానగుణం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): పేద విద్యార్థుల చదువులకు దాతలు సహకారాలు అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎల్.పురన్‌దాస్ అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత కమలమ్మ,మనోహర్‌బాబు దంపతులు దుస్తువులు, షూ అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.... దాతలు పేద విద్యార్థులకు ఇలాంటి సేవలందించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత పదవులు సాధించి ఇదే తరహాలో పేదవారికి సహాయం చేయాలన్నారు. దానం చాలా మంది దగ్గర ఉన్నప్పటికి దాన గుణం కొందరిలోనే ఉంటుందన్నారు. వారిలో కమలమ్మ, మనోహర్‌బాబు దంపతులు ఒకరని కొనియాడారు. అనంతరం దాత కమలమ్మ,మనోహర్‌బాబు మాట్లాడుతూ.... భగవంతుడు తనకు ఇచ్చిన దానిలో కొంతైన విద్యార్థులతో పంచుకుంటున్నానని తెలిపారు. పేద విద్యార్థులకు సహకారం అందించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం దాతను ప్రధానోపాధ్యాయులు ఎండీ మునీర్‌పాషా, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేణు, అంగన్‌వాడీ టీచర్ స్వరూప,ఆశ కార్యకర్త సుజాత, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): మున్సిపల్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ చేవెళ్ల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈనెల 14,15తేదిల్లో జిల్లాలోని తుర్కయాంజల్‌లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమకార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున్న హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ చేవెళ్ల ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి సిద్ధమ్మ, ఉపాధ్యక్షులు దస్తగిరి, కిష్టయ్య, జనార్దన్, బిల్‌కలెక్టర్లు రంగా, రాఘవేందర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# శ్రీ రామచంద్ర విద్యాలయ పాఠశాలలో వసతుల లేమి

★ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కన్నా నాయక్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10): పేరుకే ప్రైవేటు పాఠశాలలు పాఠశాలలో వసతుల లేమి మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ వైనం. మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ లో శ్రీరామచంద్ర విద్యాలయను మండల విద్యాధికారి డా.కన్న నాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో సెక్యూరిటీ మెజర్స్ పాటించట్లేదని, తరగతి గదులకు తలుపులు లేవని, తరగతి గదులు ఇరుకుగా ఉండి ఇబ్బందులు పడుతున్న దృశ్యాన్ని ఎంఈఓ చూశారు. సరిపడ వెలుతురు లేదని కొన్ని తరగతి గదిలో ఫ్యాన్లు పనిచేయట్లేదని, 9 వ తరగతి గదిలో ఎలక్ట్రిక్ వైర్లు వేలాడుతున్నాయని, విద్యార్థులకు బెంచీలు సౌకర్యంగా లేవని, గేమ్స్ సమయ పాలన ఉండదని విద్యార్థులు ఎంఈఓతో తమ ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాల సందర్శన సమయంలో పాఠశాల ప్రిన్సిపాల్ అందుబాటులో లేరని అన్నారు.

సూర్య
www.suryaa.com



# పారదర్శక పరిపాలనకే సమాచార హక్కు చట్టం పునాది : ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి

● కీసరలో సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన సదస్సు






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 10):** కీసర తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, తహశీల్దార్ అశోక్ కుమార్, కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎనిమిది తహశీల్దార్ కార్యాలయాల పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు, సమాచార హక్కు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. "ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడం, పారదర్శకతను తీసుకురావడమే సమాచార హక్కు చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రతి పౌరుడికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సమాచారాన్ని కోరే హక్కు ఉందని, అధికారులు సకాలంలో సమాచారం అందించాల్సిన బాధ్యత వహించాలని ఆయన సూచించారు. ప్రజలు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ చట్టం సక్రమంగా అమలైతే పారదర్శక పరిపాలనకు దోహదం అవుతుందని ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చట్టంలోని కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా సెక్షన్ 4 (పబ్లిక్ అథారిటీలు వెల్లడించాల్సిన సమాచారం), సెక్షన్ 6 (సమాచారం కోరే విధానం), సెక్షన్ 7 (సమాధానం ఇవ్వాల్సిన సమయం), సెక్షన్ 19 (అపీల్స్ ప్రక్రియ) వంటి విభాగాల ప్రాముఖ్యతను వివరించారు. "పౌర సమాచార అధికారులు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో అందించాలి. అత్యవసర సందర్భాల్లో 48 గంటల్లో స్పందించాలి" అని ఆర్డీఓ గుర్తు చేశారు.

డివిజన్ పరిధిలోని అన్ని పౌర సమాచార అధికారులు, సహాయ అధికారులు ప్రజల అభ్యర్థనలకు సకాలంలో స్పందించాలని ఆర్డీఓ ఆదేశించారు. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం జరిగితే అది చట్ట ఉల్లంఘనగా పరిగణించబడుతుందని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాకారులు సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించే సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. "తెలుసుకోవడం నీ హక్కు – సమాధానం ఇవ్వడం మా బాధ్యత" అనే సందేశంతో పాటలు, నృత్యాలతో కళాకారులు ఆకట్టుకున్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలి

## టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):** కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని స్పీకర్ ప్రసాద్ కుమార్ నివాసంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ప్రధాన పాత్ర వహించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క సోషల్ మీడియా నాయకుడిపై ఉందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని ,త్వరలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు నియోజక వర్గ సోషల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్యలో సోషల్ మీడియా విభాగం వారధి లాగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ మీడియా ఇంచార్జ్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, సిద్దునూరు యాదగిరి, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్ కుమార్, కో కోర్డినేటర్ నరేందర్ రోహిత్ మరియు వివిధ వార్డుల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## జీనోమ్ వ్యాలీ సిఐ గురువయ్య



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్,10)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్(తుర్క పల్లి) సీఐ గురవయ్య,శామీర్ పేట డిఐ రాజు అన్నారు. శుక్రవారం ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి ఆధ్వర్యంలో హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్ పాత్రికేయులకు హెల్మెట్ల అందజేశారు. సందర్భంగా జీనోమ్ వ్యాలీ సీఐ గురవయ్యమాట్లాడుతూ,.. సమాజానికి ప్రతి విషయాన్ని తెలియజేసే విలేకరులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని2024లో రోడ్డు ప్రమాదాలలో 30వేల మంది హెల్మెట్ ధరించని 14నుంచి 30 సంవత్సరాలలోపు వారే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. డి ఐ రాజు మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదా లు జరిగి వ్యక్తులు మరణిస్తే దాని యొక్క ప్రభావం పూర్తిగా కుటుంబం పై పడుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేసిన హజ్ కమిటీ మెంబర్ ముజీబ్ ను పాత్రికేయులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది...

● మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్



**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(అక్టోబర్ 10):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని మాజీ జడ్పిటిసి కోట్ల మహిపాల్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అన్నారు. తెలంగాణ ప్రజలను అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేసిందని అన్నారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని రెడ్డి సామాజిక వర్గం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్,మాజీ సర్పంచ్ శిరీష రమేష్,మాజీ సర్పంచ్ కాషాప్ప,రొయ్యల బాల్ రాజ్,రమేష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్కారాజ్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నకేశవులు, బీఆర్ఎస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి....

● బైపాస్ రోడ్‌లో భూమి కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలి అని కోరిన ఎమ్మెల్యే బుయ్యని



**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):**
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని కలిశారు. హైదరాబాద్ నగరంలోని సంబంధిత శాఖ కార్యాలయంలో ఉన్న ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి తాండూరు పట్టణ శివారులో బైపాస్ రోడ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారంగా ఇరవై ఐదు కోట్ల రూపాయల జీఓను విడుదల చేయాలి అని ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్‌ను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు.ఎమ్మెల్యే కోరిన మేరకు సెక్రటరీ కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మర్పల్లి సంతలో సెల్‌ఫోన్ దొంగలున్నారు జాగ్రత

● స్మార్ట్ ఫోన్లతో సంతకొస్తే అంతే...

● మోసగాళ్ళు సైతం జాగ్రత

**మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10)**
మర్పల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారము సంత జరుగుతుంది.మారుమూల గ్రామాల నుండి అధిశాతం ప్రజలు తముపండించి పంటలతో పాటు,కూరగాల కొనుగోలు కోసం వస్తుంటారు ఇదే అదనుగాసెల్‌ఫోన్ దొంగలు తమ తమ చేతివాటం చూపిస్తూ ఫోన్లను తస్కరిస్తూన్నారు. కూరగాయల కొనుగోలులో వినియేగదారులుంటే వారి వారి వెంట చాటు మాటుగా మాటేసి వారి జేబులు ఖాలీ చేస్తూ ఫోన్లతో పాటు వారికి ఏమి దొరికిన తస్కరించడంపరిపాటిగా సాగుతుంది.గత నెల క్రితం కొత్లాపూర్ గ్రామానికి చెందిన ఓ వృద్ద మహిళసంతకు వచ్చి కూరగాయలు కొందామంటే ఆమే మెడలో ఉన్న బంగారు గుండ్లను మాయా మాటలు చెప్పి తస్కరించగా వృద్ద మహిళ లభోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించగా అప్పటికే ఆ అగంతకుడు పారి పోయాడు.గతంలో పోలీసులు సంతలో మఫ్టీలో పోలీసులు గస్తీ ఉండడంతో దొంగలు కొంత బయపడి రావడం మానేసినట్లు తెలిసింది.పోలీసులు గ్రామాలలో కూడా కొంత గస్తీ నిర్వయించాలనీ మండలంలోని కొన్ని గ్రామాలలో యువకులు సమయం సందర్భంలేకుండా మద్య సేవిస్తూ అటు తల్లీ తండ్రులను ఇటు అమాయకపు ప్రజల పట్ల దురుసుగా వ్యవరిస్తూ గొడవలకు దిగుతున్నట్లు తెలిసింది.పోలీసులు కొంత నిఘాపెంచి అరికట్టాలనీ కొందరు మండల ప్రజలు కోరుతున్నారు.

# బ్రిలియంట్ కాలేజీలో భారీ చోరీ

- రూ.1.07 కోట్ల నగదును ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు
- దుండగులు కోసం 15 ప్రత్యేక టీమ్‌లు గాలింపు చర్యలు
- పోలీసులకు అంతుచిక్కని అనుమానాలు
- అబ్దుల్లాపూర్?మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన






అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 10: బ్రిలియంట్ కాలేజీలో భారీ చోరీ జరిగిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ బ్రిలియంట్ కాలేజీలో దాదాపుగా రూ. 1.07కోట్ల వరకు నగదును గుర్తు తెలియని వ్యక్తులకు ఎత్తికెళ్లినట్లు గమనించి కాలేజీ ప్రిన్సిపల్ వీరన్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీసులతో పాటు ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, క్రైమ్ డీపీపీ, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్? రెడ్డి, క్లూ టీమ్?లతో సహా వచ్చి సంఘటన స్థలానికి చేరుకొని కాలేజీలోని ఆఫీసు కార్యాలయాన్ని పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులు బ్రిలియంట్ కాలేజీ పరిసరాల ప్రాంతాలను కలిగి తిరిగారు.

### ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 18లక్షల విలువైన బాణా సంచాను పట్టుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్–ఈస్ట్‌జోన్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅక్రమంగా బాణా సంచాను నిల్వ ఉంచిన గోడౌన్‌పై ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, ఆఫ్జల్‌గంజ్ పోలీసులు దాడులు నిర్వహించి,సుమారు రూ.18లక్షల విలువైన బాణాసంచాను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. అబిడ్స్ బొగ్గులకుంట ప్రాంతానికి చెందిన శ్యామ్‌కుమార్ సుగంధి (55) ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధి ఉస్మాన్‌గంజ్ రోడ్డులో మోహన్‌లాల్ ఫైర్ వర్క్స్ ప్రక్కనగల గోడౌన్‌లో అక్రమంగా బాణా సంచాను నిల్వ ఉంచినట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం అందడంతో, తమ పోలీసులు,ఈస్ట్‌జోన్ పోలీసు బృందంకల్సి శుక్రవారం దాడులు నిర్వహించి,ఓ నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి రూ.18లక్షల విలువైన పలు రకాల బాణా సంచాలను స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం నిందితుడిని ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యు. చంద్రశేఖర్, ఎస్.ఐ.లు ఎం. అనంతచారి,ఎస్. కరుణాకర్‌రెడ్డి, పి. నాగరాజుతోపాటు ఆఫ్జల్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు.

### దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఏన్యువల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పావల్లీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ శుక్రవారం ప్రత్యేకంగా గాంధీనగర్ డివిజన్‌లోని దోమలగూడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, ఏన్యువల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించి,అక్కడనున్న ఏడాది పాటుకు సంబంధించిన రికార్డులను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి. సంబంధిత పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్,డి.ఐ.,ఎస్.ఐ.లుకల్సి ప్రత్యేకంగా పోలీసింగ్,ఆవేర్‌నెస్,ఉమెన్ సేఫ్టీ,సైబర్ క్రైమ్స్,యాంటీ డ్రగ్స్ అబూస్,ట్రాఫిక్ రూల్స్,సి.సి.టి.వి. కెమెరాలులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని,యూత్,కమ్యూనిటీ,స్పోర్ట్స్‌లో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. శిల్పావల్లీ ప్రత్యేకంగా ఇటీవల ముగిసిన గణేష్ నిమజ్జనంను ఎంతో శ్రమించి,ప్రశాంతంగా నిమజ్జనం ముగిసేవిధంగా కృషి చేసినందుకు ప్రత్యేకంగా దోమలగూడ పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ అదనపు డి.సి.పి. ఆనంద్, గాంధీనగర్ డివిజన్ ఏ.సి.పి. యాదగిరి,ఇన్‌స్పెక్టర్ అంజద్‌అలీ, డి.ఐ. సుధాకర్,ఎస్.ఐ.లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్‌లో వాహనాల తనిఖీలు

- ఎన్ డీపీఎల్ మద్యాన్ని పట్టుకున్న రంగారెడ్డి ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్
- పట్టుబడిన 198 మద్యం బాటిళ్లు
- బాటిళ్ళ విలువ రూ. 8 లక్షలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):పహాడీ షరీఫ్ ప్రాంతంలో రంగారెడ్డి ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ లు శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఢిల్లీ, గోవా తదితర ప్రాంతాల నుంచి తీసుకు వస్తున్న 198 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా విమానాల్లోనూ, బస్సుల్లోనూ, కార్లలోను గోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి వాహనాల్లో పెట్టుకొని తీసుకు వెళ్తున్న బాటిళ్ళను తనిఖీలు చేపట్టి వాటిని స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు రూ.8 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. వాహనాల తనిఖీల్లో ఏఈఎస్ జీవన్ కిరణ్ తో పాటు ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ సుభాష్ చంద్ర రావు, బాలరాజు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రవి, అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ డీపీఎల్ మద్యాన్ని పట్టుకున్న రంగారెడ్డి ఎన్ ఫోర్స్ మెంట్ టీంను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అభినందించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 10): తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ పాషా గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, డిసిసి ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్‌రెడ్డి శుక్రవారం స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మహమ్మద్ పాషా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్‌రెడ్డి 2500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.నివాళులర్పించినవారిలో మాజీ సర్పంచ్ బాలమైసయ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు ,మహేష్ ,శంషోద్దీన్ ,యాదగిరి తదితరులు ఉన్నారు.

### జోనల్ లెవెల్ వాలీ బాల్ లో సత్తా చాటిన నందివనపర్తి స్కూల్



యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 10): జోనల్ లెవెల్ వాలీ బాల్ అండర్ 14 లో నందివనపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. జోనల్ లెవెల్ లో జరిగిన ఆటల పోటీలలో వాలిబాల్ అండర్ 14 విభాగం లో 46 టీం లు పోటీపడగా అందులో నందివనపర్తి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. నందివనపర్తి టీం కెప్టెన్ శరత్ చాలా చాకచక్యంగా ఆడి జిల్లా టీంకి ఎంపిక అయ్యారని ఉపాధ్యాయులు కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నంది వనపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ వెంకట రామ శాస్త్రి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు,పీడీ శ్రీనివాస్ కు, అండర్ 14 టీమ్ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందివనపర్తి గ్రామ ప్రజలు విజేతలకు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

### గోడపత్రిక ఆవిష్కరణతో రాష్ట్ర మహాసభల వేడుకలకు శ్రీకారం

"తుర్కయంజాల్‌లో అక్టోబర్ 14, 15న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలు"



బాలాపూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఐదవ మహాసభలు తుర్కయంజాల్ పట్టణంలో అక్టోబర్ 14, 15 తేదీల్లో జరగనున్నాయి. ఈ మహాసభల విజయవంతం కోసం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మీర్ పేట్ యూనియన్ అధ్యక్షుడు దాసరి బాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొని, కార్మికుల సమస్యలు ప్రభుత్వ కార్మిక విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 14న వేలాది మంది మున్సిపల్ కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ జరుగనుందని చెప్పారు. మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం, పర్మినెంట్ హోదా, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గ్రాట్యూటీ, వారాంతపు సెలవులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కార్మికుల వాటా వంటి హక్కుల సాధనకై యూనియన్ కట్టుబడి ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గ సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని దాసరి బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదగిరి చారి, మున్సిపల్ కార్మికులు కమలమ్మ, లలిత, బావమ్మ, బుచ్చమ్మ, స్వరూప, బి. కమలమ్మ, పున్నమ్మ, శోభ, శ్రీకాంత్, సతీష్, తుల్జమయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ.

# ఎంఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

–" ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు పొందిన కామేష్ రెడ్డి"

–"మీర్ పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడిని శాలువాతో సత్కరించిన పలువురు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి"





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 10):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి శాలువా కప్పి సత్కరించగా, కార్తీక్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
వీరిద్దరూ కామేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో రామన్ యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎలమేటి సుమంత్ రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.జన్మదినోత్సవం ఆనందోత్సాహాలతో, శుభాకాంక్షల సందడి మధ్య జరిగిందిని పలువురు పేర్కొన్నారు.

# హవాలా డ్రగ్ నిందితుల నుంచి భారీగా రూ.3.084 కోట్ల నగదు స్వాధీనం

### 25 మంది నిందితులను పట్టుకున్న ఈగల్స్ హంట్ ఏలైట్ యాక్షన్ గ్రూప్ ఫర డ్రగ్ లా ఏన్‌ఫోర్స్‌మెంట్ బృందం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఈగల్స్ హంట్ ఏలైట్ యాక్షన్ గ్రూప్ ఫర డ్రగ్ లా ఏన్‌ఫోర్స్‌మెంట్ బృందం డ్రగ్ మనీల్యాండెర్స్‌లో పలువురు విదేశీ,దేశ డ్రగ్స్ హవాలా డ్రగ్స్ నిందితులను రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకుని,వారివద్దనుంచి ఏకంగా రూ.3.084 కోట్ల నగదును శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా దేశంలోని ముంబాయి, ఢిల్లీ, రాజస్తాన్, గోవాల్లో డ్రగ్స్ హవాలా మార్గంలో డ్రగ్స్‌ను సరఫరా చేసే ముఠాను ఈగల్ బృందం పట్టుకుంది.